# కా॥ జగ్గారపు సుబ్బారావు అంతిమయాత్ర - అంత్యక్రియలు

**17-12-22**న మరణించిన సిపిఐ(ఎం-ఎల్) గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు కా॥ సుబ్బారావు అంత్యక్రియలు 18వ తేదీన మంగళగిరి శ్మశానవాటికలో జరిగాయి. అంతకు ముందుగా ఆయన మృతదేహాన్ని సందర్శనార్థం శ్రామిక నగర్‌లోని వారి ఇంటివద్ద వుంచారు. సిపిఐ(ఎం-ఎల్) కేంద్ర కమిటి సభ్యులు కా॥ గుర్రం విజయకుమార్ కా॥ సుబ్బారావు మృతదేహంపై ఎర్రజెండా వుంచి జోహార్లర్పించారు.

ఆ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కా॥ ఎం.ఎస్. నాగరాజు అధ్యక్షతన అక్కడే నిర్వహించిన సంతాపసభలో ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర కార్యదర్శి కా॥ జె. కిషోర్‌బాబు; కా॥ సుబ్బారావు గారి పెద్ద అల్లుడు, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కా॥ మేకల ప్రసాద్‌తో సహా ఇతర కుటుంబసభ్యులు, వివిధ విప్లవ, వామపక్ష పార్టీల, రాజకీయ పక్షాల, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజాతంత్ర వాదులు, కా॥ సుబ్బారావు మృతదేహంపై పూలు వుంచి, ఆయనకు జోహార్లర్పిస్తూ మాట్లాడారు. శ్మశానవాటిక వరకు వందలాదిమంది వెంట నడవగా అంతిమయాత్ర జరిగింది. అనంతరం, అంత్యక్రియలు జరిపి శ్రామిక ప్రజా ఉద్యమ నాయకునికి తుది వీడ్కోలు పలికారు.

*****